రాగం :　　　　　　　　రచన : డా॥ ఆచార్య తిరుమల

తాళం :　　　　　　　　సంగీతం :

గానం :

# 53. ఈ సంక్రాంతికి

ప॥ ఈ సంక్రాంతికి

ఎటు చూసిన వేడుకలే

కాంతి గీత మాలికలే !! ॥ఈ॥

చ॥1 పచ్చని తోరణాలు - పసుపు గడపలు

కనువిందు ముగ్గులు - కన్నె గొబ్బెమ్మలు

ఆబాల వృద్ధుల అభ్యంగ స్నానాలు

ఆ పైన దీవెనలు అమర గానాలు ॥ఈ॥

చ॥2 పిండివంటల తావి వెదజల్లు సరసాలు

ఎర్ర బారిన మోవి ఎరిగించు రాగాలు

బావతో మరదళ్ళ పరిహాస బంధాలు

కొత్త పెనిమిటి కనుల నటియించు అందాలు ॥ఈ॥

చ॥3 బసవన్న గీతాలు భక్తి జయ్యరు కృతులు

ప్రాభాత ప్రార్థనలు ప్రభవ నాదాలు

ప్రవహించు మమతలో గాంధర్వ రాగాలు

ప్రభవించు సమతలో స్వర్గ భోగాలు ॥ఈ॥